



ఆర్సీపురం నుంచి భారీ సంఖ్యలో సీఎం సభకు తరలివెళ్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్, బీఆర్ఎస్ శ్రేణులు

# సీఎం ఆశీస్సులతో అభివృద్ధి



సీఎం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

- మళ్లీ దీవించి మూడోసారి గెలిపించండి
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, నవంబర్ 23 : సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాను. మళ్లీ మీరు దీవిస్తే మూడోసారిఎమ్మెల్యేగా మీకు సేవలందిస్తాను. సీఎం కేసీఆర్‌కు పటాన్‌చెరు గురించి సమస్తం తెలుసు. పటాన్‌చెరుపై ప్రేమతో నిధులను అందజేశారు. తొమ్మిదేళ్లకాలంలో రూ. 9వేల కోట్ల అభివృద్ధిని చేశాను. సీఎంకేసీఆర్ గతెన్నికల చేసిన వాగ్దానాలను నేరవేర్చారు. పటాన్‌చెరును ఆర్డీవో కార్యాలయాన్ని, పాలాటెక్నిక్ కళాశాల, రిజిస్ట్రేషన్ కార్యాలయం మంజూరు చేశారు. మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రో రైలు ఇచ్చేందుకు హామీ ఇచ్చి కార్యాచరణ ప్రారంభించారు. దక్కన్‌ఇండస్ట్రీ ప్రారంభోత్సవానికి వచ్చిన సమయంలో పటాన్‌చెరు మార్కెట్‌కు స్థలం కావాలని నేను కోరిన వెంటనే 14ఎకరాల స్థలాన్ని మార్కెట్ కోసం కేటాయిస్తున్న జీవో ఇచ్చారు. నేడు అది రూ. 500కోట్ల విలువ చేసే స్థలం మార్కెట్ కోసం ఇవ్వడం జరిగింది. బీరంగూడ నుంచి కిష్టారెడ్డిపేట వరకు బ్రహ్మాండమైన రోడ్డును వేయించారు. మంత్రి హరీశ్‌రావు అందజేసిన సహాయం మరువలేనిది. రూ. 350కోట్లతో సూపర్‌స్పెషాలాటీ దవాఖాను నిర్మిం చేందుకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. కరోనా కాలం లో రెండేండ్ల పాటు అభివృద్ధి కుంటుపడిన సీఎం ఆశీస్సులతో నిరంతర అభివృద్ధి కొనసాగింది. హిందీ రాష్ట్రాలకు సంబంధించిన అర్హులైన ప్రజల కోసం 75గజాల ఇంటిస్థలం ఇవ్వాలని కోరుతున్నాను. గృహలక్ష్మి కింద పథకంలో రూ. 3లక్షలు అందజేయాలి. పటాన్‌చెరు నుంచి శంకర్‌పల్లికి డబుల్ రోడ్డు వేయాలి. గుమ్మడిదలలో రైతుల కోసం గోదాం ఏర్పాటు చేయాలి. గుమ్మడిదల, తెల్లపూర్, అమీన్‌పూర్‌కు జూనియర్ కళాశాల, గుమ్మడిదల మండలంలో మినీ స్టేడియం నిర్మించాలి. తెల్లపూర్‌లో నాలుగు వందలెకరాల స్థలం ఐటీ సంస్థల కోసం సేకరించాము.



పటాన్‌చెరు పటేల్‌గూడలో బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు



సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని సెల్‌ఫోన్‌లో బంధిస్తున్న అభిమానులు



సీఎం సభ ప్రాంగణంలో జిన్నారం బీఆర్ఎస్ నాయకులు



బొల్లారం : ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



గుమ్మడిదల: వీరన్నగూడెంలో కారుగుర్తుకు ఓటేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు



అమీన్‌పూర్ : బహిరంగ సభకు ర్యాలీగా తరలివెళ్తున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహగౌడ్

## సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

అమీన్‌పూర్, నవంబర్ 23 : మండలంలోని పటేల్‌గూడలో నిర్వహించిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నర్సింహగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు ర్యాలీగా తరలి వెళ్లారు.

**సీఎం ప్రజా ఆశీర్వాద సభకు..**

జిన్నారం, నవంబర్ 23 : పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా సీఎం కేసీఆర్ పటాన్‌చెరులో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు జిన్నారం మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం భారీగా తరలివెళ్లారు. జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశంగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్, ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బస్సులు, డీసీఎంలు, కార్లు, బైక్‌ల మీద తరలి వెళ్లారు.



వట్‌పల్లి : పల్వట్లలో రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్

## అభివృద్ధిని చూసి ఓటేయండి

వట్‌పల్లి, నవంబర్ 23 : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కొరి కష్టాలు కొని తెచ్చుకున్నట్టేనని అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్ అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని పల్వట్ల, ఖాదీరాబాద్, సాయిపేట, మర్వెల్లి, బీజిలీపూర్, కేరూర్ గ్రామల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో జరిపించిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలన్నారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. రోడ్‌షోలో స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి, సర్పంచ్ స్వర్ణలత, ఎంపీటీసీ సుజాత, మాజీ జడ్పీ చైర్మన్ బాలయ్య, వరం అధ్యక్షుడు వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి శివాజీరావు, రైతుబంధు సమితి అధ్యక్షుడు అశోక్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వినోద్, నాయకులు జగదీశ్వర్, వీరేశం, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



వట్‌పల్లి : ఎమ్మెల్యేకు మద్దుతగా ప్రచారంలో పాల్గొన్న మహిళలు